# మూసీ నిర్వాసితులకు ప్రభుత్వం గుడ్ న్యూస్..
# 37 కోట్ల 50 లక్షల నిధులు విడుదల

హైదరాబాద్ పెన్ పవర్:మూసీ నిర్వాసితులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. నిర్వాసితులకు ఆర్థిక సాయం కోసం ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఈ మేరకు మూసీ రివర్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌కు రూ.37 కోట్ల 50 లక్షలు ఫండ్స్ విడుదల చేస్తూ శనివారం (ఫిబ్రవరి 1) పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

- మిగతా 3లో...



పెన్ పవర్
10 YEAR ANNIVERSARY 2014 - 2024
తెలంగాణ రౌండప్
ఆదివారం 2 ఫిబ్రవరి 2025 పేజీలు 8

## కేసీఆర్ కొడితే ఎలా ఉంటుందో నీ మాజీ గురువును, నీ ప్రస్తుత గురువు తల్లిని అడుగు

- కేసీఆర్ కొట్టిన దెబ్బ తిన్న వారిని అడగాలన్న కేటీఆర్
- రేవంత్ కమీషన్ లేకుండా పాలన చేయాలన్న కేటీఆర్
- కేసీఆర్ అంటే హిస్టరీ... రేవంత్ రెడ్డి అంటే లాటరీ అని ఎద్దేవా



హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ, "కేసీఆర్ కొడితే ఎలా ఉంటుందో నీ మాజీ గురువును అడుగు, నీ ప్రస్తుత గురువు రాహుల్ గాంధీ

-3 లో



సర్వే నెంబర్ 120 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు..

# సర్వే నెంబర్ 120లో... రెవెన్యూ కూల్చివేతలు

**ట్రైబల్ వెల్ఫేర్ స్థలంలో రూము నిర్మాణం.. మరోచోట రూము,రెండు బేస్మెంట్లు..**

- దుండిగల్ గండిమైసమ్మ రెవెన్యూ అధికారులకి సవాల్ విసురుతున్న కబ్జాదారులు..
- కూల్చివేసి చేతులు దులుపుకుంటున్న రెవెన్యూ అధికారులు..
- కబ్జాదారులపై కేసుల నమోదు లేకపోవడంతో బరితెగించి మళ్ళీ మళ్ళీ నిర్మాణాలు చేపడుతున్నారు..
- రెవెన్యూ అధికారుల వైఫల్యం.. కబ్జాదారుల చలాకీతనంతో..! ప్రభుత్వ ఆస్తులు పరాధీనం..

**దుండిగల్, పెన్ పవర్, ఫిబ్రవరి 1:** ఎందుకో గానీ.. కబ్జాదారులంటే రెవెన్యూ అధికారులు ఎప్పుడూ సహక రించే ధోరణితోనే వ్యవహరి స్తున్నారు.. ఏళ్ళ తరబడిగా కబ్జాలకు పాల్పడటం, అధికారులు తరచూ కూల్చివేయడం.. ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది.. ఈ క్రమంలో కబ్జాదారులపై కేసుల నమోదు ఊసే ఉండదు.. చివరికి ఏదో ఒకరోజు కబ్జాదారులకే సొంతమై పోతుంది.. అలాంటప్పుడు మొక్కుబడి చర్యలు అవసరమా..? కేసు పెట్టలేదని మీడియా ప్రశ్నిస్తే..! కబ్జాదారులు ఎవరో తెలియదు కదా అంటూ తెలివిగా సమాధానం చెబుతారు..! నేతల సిఫార్సులు..! కబ్జాదారుల ముడుపులు..? వెరసి ఏదో రకంగా అధికారులతో సంబంధం ఉన్నప్పటికీ ఏమీ తెలియ నట్టు వ్యవహరిస్తారు.. పైగా అధికారు లకు బాధ్యతలేనట్టు..! మీడియా వెంటబుతున్నారని, వాళ్ళను మేనేజ్ చేసుకోండి..? అంటూ బాధ్యతా రహితంగా వ్యవహరించే అధికారు లు లేకపోలేదు.. డి.పోచంపల్లి సర్వే నెంబర్ 120 ప్రభుత్వ భూమిలో కబ్జాదారులు రెవెన్యూ అధికారులకి సవాల్ విసురుతున్నారు..

-2లో



మరోచోట గతంలో కూల్చినచోట గుడిసెలా అమర్చుకుని, కోర్టు ఆర్డర్ అంటూ ఫ్లెక్సీ ఏర్పాటు..

## ఆయన వెనుకుంది ఏ పార్టీయో అందరికీ తెలుసు.. వాళ్లు ఆడిస్తున్నట్టు ఆడుతుండు

- మూడుసార్లు పోటీ చేస్తే డిపాజిట్‌రాలె
- దళితుల్లో ఏ వర్గానికి నేను వ్యతిరేకం కాదు: చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి



**హైదరాబాద్ పెన్ పవర్:** మందకృష్ణ మాదిగ తనపై రేటింగ్‌కోసమే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి అన్నారు. సూర్యాపేటలో ఆయన మాట్లాడుతూ.. తన కుటుంబంపై కృష్ణ మాదిగ చేసిన ఆరోపణల్లో నిజం లేదన్నారు. 'ఆయన వెనకాల ఏ పార్టీ ఉందో అందరికీ తెలుసు. వాళ్లు

-3 లో

## తెలంగాణపై బీజేపీ వివక్ష చూపిస్తోంది... రాజకీయంగా రాష్ట్రాన్ని దెబ్బతీయాలని చూస్తోంది

- తెలంగాణకు ఇచ్చింది గుండుసున్నా అని విమర్శ
- తెలుగింటి కోడలు అయి ఉంటే తెలంగాణపై అభిమానం చూపలేదని ఆగ్రహం
- రాజకీయ లబ్ధి కోసం బీహార్‌కు భారీ కేటాయింపులని ఆరోపణ

-3 లో

హైదరాబాద్ పెన్ పవర్:కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపుతోందని, రాజకీయంగా రాష్ట్రాన్ని దెబ్బతీయాలని చూస్తోందని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. కేంద్ర బడ్జెట్‌పై ఆయన మీడియాతో మాట్లాడుతూ, నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయించింది శూన్యమన్నారు. తెలుగు కోడలు అయి ఉండి కూడా నిర్మలా సీతారామన్ తెలంగాణపై అభిమానం చూపించలేకపోయారని విమర్శించారు.త్వరలో




సర్వే నెంబర్ 120 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు..

# సర్వే నెంబర్ 120లో...
# రెవెన్యూ కూల్చివేతలు

- దుండిగల్ గండిమైసమ్మ రెవెన్యూ అధికారులకి సవాల్ విసురుతున్న కబ్జాదారులు..
- కూల్చివేసి చేతులు దులుపుకుంటున్న రెవెన్యూ అధికారులు..
- కబ్జాదారులపై కేసుల నమోదు లేకపోవడంతో బరితెగించి మళ్ళీ మళ్ళీ నిర్మాణాలు చేపడుతున్నారు..
- రెవెన్యూ అధికారుల వైఫల్యం.. కబ్జాదారుల చలాకీతనంతో..! ప్రభుత్వ ఆస్తులు పరాధీనం..

ఎందుకో గానీ.. కబ్జాదారులంటే రెవెన్యూ అధికారులు ఎప్పుడూ సహక రించే ధోరణితోనే వ్యవహరి స్తున్నారు.. ఏళ్ళ తరబడిగా కబ్జాలకు పాల్పడటం, అధికారులు తరచూ కూల్చివేయడం.. ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది.. ఈ క్రమంలో కబ్జాదారులపై కేసుల నమోదు ఊసే ఉండదు.. చివరికి ఏదో ఒకరోజు కబ్జాదారులకే సొంతమై పోతుంది.. అలాంటప్పుడు మొక్కుబడి చర్యలు అవసరమా..? కేసు పెట్టలేదని మీడియా ప్రశ్నిస్తే..! కబ్జాదారులు ఎవరో తెలియదు కదా అంటూ తెలివిగా సమాధానం చెబుతారు..! నేతల సిఫార్సులు..! కబ్జాదారుల ముడుపులు..? వెరసి ఏదో రకంగా అధికారులతో సంబంధం ఉన్నప్పటికీ ఏమీ తెలియ నట్టు వ్యవహరిస్తారు.. పైగా అధికారు లకు బాధ్యతలేనట్టు..! మీడియా వెంటబుతున్నారని, వాళ్ళను మేనేజ్ చేసుకోండి..? అంటూ బాధ్యతా రహితంగా వ్యవహరించే అధికారు లు లేకపోలేదు.. డి.పోచంపల్లి సర్వే నెంబర్ 120 ప్రభుత్వ భూమిలో కబ్జాదారులు రెవెన్యూ అధికారులకి సవాల్ విసురుతున్నారు..

**దుండిగల్, పెన్ పవర్, ఫిబ్రవరి 1:**

## ట్రైబల్ వెల్ఫేర్ స్థలంలో రూము నిర్మాణం.. మరోచోట రూము,రెండు బేస్మెంట్లు..
















బేస్మెంట్ నిర్మాణాలు కూల్చివేస్తున్న రెవెన్యూ సిబ్బంది..


మరోచోట గతంలో కూల్చినచోట గుడిసెలా అమర్చుకుని, కోర్టు ఆర్డర్ అంటూ ఫ్లెక్సీ ఏర్పాటు..

దుండిగల్ గండిమైసమ్మ మండల కార్యాలయం సమీపంలో నిర్మిస్తున్న అక్రమ కట్టడాలను శనివారం రెవెన్యూ అధికారులు కూల్చివేశారు.. దొమ్మర పోచంపల్లి సర్వే నెంబర్ 120/11 ట్రైబల్ వెల్ఫేర్ సంస్థకి కేటాయించిన స్థలంలో ఒక రూమును కూల్చివేసిన రెవెన్యూ అధికారులు.. దుండిగల్ మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ సెక్షన్ కార్యాలయం ప్రహరీగోడకి అవతల రెండు బేస్మంట్ నిర్మాణాలు, ఒక రూమును దుండిగల్ తహశీల్దార్ ఆదేశాలతో రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో జేసిబితో నేల మట్టం చేశారు.. సంబంధిత స్థలంలో అక్రమార్కులు తరుచూ అక్రమంగా నిర్మాణాలు చేపట్టడం..! రెవెన్యూ అధికారులు పలుమార్లు కూల్చివేయడం పరిపాటిగా మారింది.. ఈ కబ్జాలకు శాశ్వత పరిష్కారం ఏంటి..? అక్రమార్కులపై అధికారులు కేసులు పెట్టక పోవడానికి కారణం..? అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు..

దుండిగల్ మండలం దొమ్మర పోచంపల్లి గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 120 అత్యంత విలువైన ప్రభుత్వ భూములు.. అయినప్పటికీ రెవెన్యూ అధికారుల అలసత్వం కారణంగానే కబ్జాదారులు రెచ్చి పోతున్నారని సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.. పోలీస్ స్టేషన్ సమీపంలోని ట్రైబల్ వెల్ఫేర్ సంస్థకి కేటాయించిన స్థలాన్ని ఇంత బహిరంగంగా కబ్జాలకు పాల్పడిన వ్యక్తులపై రెవెన్యూ అధికారులు ఉదాసీనతతో వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది.. ప్రభుత్వ భూముల్లో బేస్మంట్‌లు, గదులు నిర్మించడం వెంటనే కోర్టు ఆర్డర్ ఉందని బోర్డులు, ఫ్లెక్సీలు పెట్టడం కబ్జాదారులకి ఫ్యాషన్ అయిపోయింది.. ఈ వ్యవహారంలో అధికారులు కూడా లోతుగా ఆలోచించకుండా కూల్చివేతలతో మమా అనిపిస్తున్నారు..

## కేసీఆర్ కొడితే ఎలా ఉంటుందో నీ మాజీ గురువును,
# నీ ప్రస్తుత గురువు తల్లిని అడుగు

- మొదటి పేజి తరువాయి

తల్లిని అడుగు" అన్నారు. వారి మెడలు వంచి తెలంగాణ సాధించిన ఘనత కేసీఆర్‌ది అని పేర్కొన్నారు. కేసీఆర్ కొట్టిన దెబ్బ తిన్నవారిని అడిగితే ఎలా ఉంటుందో చెబుతారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కర్ర లేకుండా నిలబడతారని, కానీ రేవంత్ రెడ్డి మొదట కమీషన్ లేకుండా పాలించాలని వ్యాఖ్యానించారు. ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని ధ్వజమెత్తారు. కేసీఆర్‌తో రేవంత్ రెడ్డికి పోలిక ఏమిటని ప్రశ్నించారు. కేసీఆర్ అంటే హిస్టరీ... రేవంత్ రెడ్డి అంటే లాటరీ అని చురక అంటించారు. టిక్కెట్ లేకుండానే లాటరీ గెలిచిన వ్యక్తి రేవంత్ రెడ్డి అని ఎద్దేవా చేశారు. తప్పిదారి ముఖ్యమంత్రి అయ్యారన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు పైసా తీసుకురాని బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలు ప్రజలకు క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. జాతీస్థాయిలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేకపోయారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెరో ఎనిమిది ఎంపీలను ఇస్తే రాష్ట్రానికి తెచ్చింది గుండు సున్నా అన్నారు. ఇతర రాష్ట్రాలకు నిధుల వరద పారిందన్నారు. బీజేపీతో రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందం కుదుర్చుకున్నందునే బడ్జెట్‌లో రెండోసారి కూడా చిల్లిగవ్వ రాలేదన్నారు. జాతీయ పార్టీలను గెలిపిస్తే నిండా ముంచారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి 30 సార్లు ఢిల్లీ వెళ్లింది నిధులు తెచ్చేందుకు కాదని తేలిపోయిందన్నారు.

# ఆయన వెనుకుంది ఏ పార్టీయో అందరికీ తెలుసు.. వాళ్లు ఆడిస్తున్నట్టు ఆడుతుండు

- మొదటి పేజి తరువాయి

ఆడిపిస్తున్నట్టు ఆడుతుండు. మాల, మాదిగలది పొలిటికల్‌గొడవ. మా నాన్న కాకా వెంకటస్వామీ , నేను దళితుల ఐక్యత కోసమే పనిచేశాం. ఇప్పటికీ చెప్తున్నా దళితుల్లో ఏ వర్గానికి వ్యతిరేకంగా నేను మాట్లాడలేదు. ప్రజల్లో ఆదరణ లేని కృష్ణ మాదిగ.. మూడుసార్లు ఎన్నికల్లో పోటీచేసి డిపాజిట్ కూడా రాలేదు. కుటుంబంలో ముగ్గురికి పదవులంటూ నాపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. అగ్రవర్ణాల్లో ఉన్న పది శాతం రిజర్వేషన్ లో వర్గీకరణ లేనిది, మరి ఎస్సీల్లో ఎందుకు ఉండాలి..? ముందుగా ఎస్సీల్లో ఏ వర్గానికి ఎన్ని ఉద్యోగాలున్నాయో లెక్క తేల్చాలి..' అని వివేక్ వెంకటస్వామి అన్నారు. డిజిటల్‌యుగంలో కులాహంకారాన్ని ప్రదర్శిస్తుండ్రు సూర్యాపేటలో పరువు హత్య దారుణం డిజిటల్‌యుగంలో కొంతమంది కులాహంకారాన్ని ప్రదర్శిస్తున్నారని, సూర్యాపేటలో పరువు హత్య దారుణమని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి అన్నారు. ఇవాళ సూర్యాపేట లోని మామిళ్ల గడ్డకు చెందిన వడ్లకొండ కృష్ణ పరువు హత్యకు గురైన విషయాన్ని తెలుసుకొని కుటుంబాన్ని వర్దన్నపేట ఎమ్మెల్యే నాగరాజుతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ చట్టం ప్రకారం నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. బాధిత కుటుంబానికి రూ. కోటి సాయంతో పాటు, ప్రభుత్వం ఉద్యోగం, ఐదెకరాల భూమి కొనుగోలు చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. తక్షణమే ఫాస్ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి హైకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర దర్యాప్తు జరిపించాలన్నారు. కుటుంబ సభ్యులకు పోలీసులు రక్షణ కల్పించాలని కోరారు. రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు తాను అండగా ఉంటామన్నారు. నిందితులకు శిక్ష పడే విధంగా సీఎంతో మాట్లాడుతామని హామీ ఇచ్చారు.

## బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం..
# పార్లమెంట్‌లో కేంద్రాన్ని నిలదీస్తాం



**హైదరాబాద్ పెన్ పవర్:**కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని.. దీనిపై పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కేంద్ర బడ్జెట్‌ను శనివారం (ఫిబ్రవరి 1) కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కేంద్ర బడ్జెట్‌పై మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్లో సమీక్ష నిర్వహించారు. కేంద్రం పట్టించుకోని తెలంగాణ ప్రతిపాదనలపై చర్చించారు. అనంతరం సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బడ్జెట్లో పెద్దపీట వేశారని.. మిగిలిన రాష్ట్రాలను బడ్జెట్లో పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ ఎంపీలతో చర్చించి.. పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు.

**కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ ఆశించి భంగపడ్డ అంశాలివి:**

కీలక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు నిధులు ఆశించి తెలంగాణ భంగపడింది. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్, మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టు, మెట్రో రైలు విస్తరణకు బడ్జెట్‌లో నిధులు ఆశించగా నిరాశే మిగిలింది.

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం.. తెలంగాణకు దక్కాల్సిన నిధులను ప్రభుత్వం ఆశించగా కేంద్ర బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే లేకపోవడం గమనార్హం.

గోదావరి నదీ జలాలకు సంబంధించి కేంద్రం ముందు తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రతిపాదన ఉంచింది. హైదరాబాద్ నగరంలో తాగునీటికి రానురానూ డిమాండ్ పెరుగుతుందని, గోదావరి జలాలను తరలించడంతో పాటు మూసీ నది జలాలను శుద్ధి చేస్తే ఈ సమస్య తలెత్తకుండా ఉంటుందని కేంద్రానికి ప్రభుత్వం తెలిపింది. ఈ అంశాన్ని కూడా కేంద్రం పట్టించుకోలేదు.

హైదరాబాద్ చుట్టూ రీజినల్‌రింగ్‌రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్)కు చేయూత, మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టుకు ఆర్థిక సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అడిగినా కేంద్రం ఈ ప్రతిపాదనలను పెడ చెవిన పెట్టింది.

ఏటా కేంద్రం నుంచి పన్నుల వాటాతో పాటు ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు, సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్‌ల నిధులు రాష్ట్రాలకు అందుతాయి. కేంద్రం అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి రాష్ట్రాలకిచ్చే సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్ (సీఎస్ఎస్) నిధులు వస్తాయి. ఇవి దేశంలోని ప్రతీ రాష్ట్రానికి కేంద్రం నుంచి అందేవే. కొత్తగా తెలంగాణకంటూ కేంద్రం బడ్జెట్ లో చేసిన మేలు ఏం లేదు. ఒక్కమాటలో చెప్పాలంటే.. కేంద్ర బడ్జెట్ 2025లో తెలంగాణకు దక్కింది గుండు సున్నా.

## మూసీ నిర్వాసితులకు ప్రభుత్వం గుడ్ న్యూస్..
# 37 కోట్ల 50 లక్షల నిధులు విడుదల

- మొదటి పేజి తరువాయి

మూసీ పరివాహక ప్రాంతం నుంచి ఇళ్లు ఖాళీ చేసి వెళ్తున్న వారికి ఖర్చుల కోసం ప్రభుత్వం రూ.25 వేల ఆర్థిక సహాయం చేస్తోన్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే.. శనివారం (ఫిబ్రవరి 1)15 వేల కుటుంబాలకు రూ.25 వేల చొప్పున సర్కార్ నిధులు విడుదల చేసింది. మూసీ నిర్వాసితులు ఇండ్లు ఖాళీ చేసే ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని అధికారులు పేర్కొన్నారు.

మురికి కూపంలో మునిగిపోయిన మూసీ నదిని పునరుజ్జీవం చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. మూసీని ప్రక్షాళన చేసి సుందరీకరణ చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు రెడీ చేసింది. ఇందులో భాగంగానే మూసీ పరివాహక ప్రాంతాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేసిన వారిని ప్రభుత్వం ఖాళీ చేయిస్తోంది. వారి మరో చోట పునరావాసం కల్పించడంతో పాటు.. ఇళ్లు ఖాళీ చేసి వెళ్తున్న వారికి ఒక్కో కుటుంబానికి రూ.25 వేలు ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయించింది. ఈ క్రమంలోనే ఇళ్లు ఖాళీ చేసి వెళ్తున్న వారికి రూ.25 వేల ఆర్థిక సహాయం అందజేస్తోంది.

# తెలంగాణపై బీజేపీ వివక్ష చూపిస్తోంది... రాజకీయంగా రాష్ట్రాన్ని దెబ్బతీయాలని చూస్తోంది

- మొదటి పేజి తరువాయి

బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నందున ఆ రాష్ట్రంలో రాజకీయ లబ్ధి కోసం భారీగా కేటాయింపులు చేశారని ఆరోపించారు. తెలంగాణ ఎన్నికల సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఇతర బీజేపీ నేతలు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎంపీలు కేంద్రమంత్రులను, ప్రధానమంత్రిని కలిసి తెలంగాణకు రావాల్సిన అనేక అంశాలపై విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకుండా పోయిందని ఆయన అన్నారు. తెలంగాణకు అవసరమైన అంశాల్లో కేంద్రం సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# 45 హత్య కేసులో నలుగురు అరెస్టు



**హైదరాబాద్ పెన్ పవర్:**మేడ్చల్ జిల్లా బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గతనెల 30న జరిగిన క్రిష్ణగౌడ్(35)హత్య కేసును పోలీసులు చేధించారు. మెదక్ జిల్లా ఏడుపాయలలో తాగిన మైకంలో క్రిష్ణగౌడ్ పై నలుగురు స్నేహితులు దాడి చేసారు. దాడిలో మృతిచెందిన క్రిష్ణగౌడ్(35) ను ఆటోలో తీసుకువచ్చి బాలనగర్ పియస్ లిమిట్స్ లో పడేసారు. దర్యాప్తులో నలుగురు నిందితుల గుర్తించి అరెస్ట్ చేసారు. రిమాండ్ కు తరలించామని బాలనగర్ డిసిపి సురేష్ కుమార్ వెల్లడించారు.

## స్టార్ హాస్పిటల్స్‌తో కలిసి.. తెలుగు ఫిల్మ్ జర్నలిస్ట్ అసోసియేషన్ హెల్త్ క్యాంప్



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలుగు ఫిలిం జర్నలిస్ట్ అసోసియేషన్ మంచి బాటలో పయనిస్తోంది. (ఫిబ్రవరి 1న) తెలుగు ఫిలిం జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్టార్ హాస్పిటల్ సౌజన్యంతో మల్టీ సూపర్ స్పెషాలిటీ హెల్త్ క్యాంప్ ఫిలిం ఛాంబర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, నిర్మాత దిల్ రాజు, టాలీవుడ్ యంగ్ హీరో విశ్వక్ సేన్ హాజరయ్యారు. దిల్ రాజు, విశ్వక్ చేతుల మీదుగా క్యాంప్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ.. 'నిత్యం బిజీగా ఉండే ఫిల్మ్ జర్నలిస్టులకు ఆరోగ్యంపై అవగాహన, శ్రద్ధ అవసరం కాబట్టి ఇలాంటి క్యాంపులు వల్ల మరింత ఆరోగ్యంగా ఉండేందుకు ఉపయోగపడతాయని' దిల్ రాజు అన్నారు.

హీరో విశ్వక్ మాట్లాడుతూ.. 'ఎప్పుడు మా అందరితో సరదాగా ఉండే ఫిల్మ్ జర్నలిస్టులు, ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలి. అందుకు ఈ హెల్త్ క్యాంపులు మరింత ఉపయోగపడతాయని' విశ్వక్ చెప్పారు. ఈ కార్యక్రమంలో స్టార్ హాస్పిటల్ సి.ఓ.ఓ భాస్కర్ రెడ్డి, తెలుగు ఫిలిం జర్నలిస్ట్ అసోసియేషన్ తో ఒక %వీ.రా.ఖ% ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ హెల్త్ క్యాంప్ కార్యక్రమంలో తెలుగు సినీ జర్నలిస్టులు పాల్గొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం, వాటిని సద్వినియోగం చేసుకోవడం ఎల్లప్పుడూ మంచి వాతావరణాన్ని అందిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్: కేంద్రమంత్రి బండి సంజయ్



**హైదరాబాద్ పెన్ పవర్:**దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. బడ్జెట్ 2025-%-%26.. పేద, మధ్య తరగతి, యువత, రైతు సంక్షేమ బడ్జెట్‌గా పేర్కొన్నారు. ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు ఇవ్వడం విప్లవాత్మక నిర్ణయం అని కొనియాడారు. ఈ మేరకు బండి సంజయ్ ఓ ప్రెస్‌నోట్‌రిలీజ్‌చేశారు. 'ఇన్‌కమ్ ట్యాక్స్‌మినహాయింపు వల్ల తెలంగాణ సహా దేశంలోని ఒక్కో ఉద్యోగికి రూ.80 వేల వరకు ఆదా ఐతది. గత 75 ఏండ్లలో మునుపెన్నడూ లేనివిధంగా మధ్యతరగతికి అనుకూలమైన బడ్జెట్ ఇది. రాష్ట్రంలో 50 లక్షల మందికిపైగా రైతులకు రూ.5 లక్షదాకా రుణం పొందే చాన్స్ ఉంది. కిసాన్ క్రెడిట్ కార్డుల కోసం రైతులంతా దరఖాస్తు చేసుకోవాలి. 2027 నాటికి అమెరికా, చైనా తర్వాత మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించే దిశగా బడ్జెట్ రూపకల్పన ఉంది. విపక్షాలు అనవసర విమర్శలు మానుకోవాలి.. కేంద్రానికి రాష్ట్రప్రభుత్వం సహకరించాలి' అని సూచించారు.

## తెలుగు కోడలు నిర్మలమ్మకు.. తెలంగాణపై ప్రేమ లేదు..

# కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు గాడిద గుడ్డు




**హైదరాబాద్ పెన్ పవర్:** తెలుగింటి కోడలు.. కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ వరుసగా 8వసారి బడ్జెట్ ప్రవేశపెట్టారు. తెలుగు కోడలైనా కాని.. తెలంగాణ ప్రేమ చూపలేదని టీపీసీస చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఈరోజు ( ఫిబ్రవరి 1) ప్రకటించిన బడ్జెట్ లో తెలంగాణకు నిర్మలా సీతారామన్ గాడిదగుడ్డు బడ్జెట్ కేటాయించారన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు. ఈ బడ్జెట్ కేవలం బీహార్ ఎన్నికల కోసమేనంటూ.. అందుకే బీహార్ నజరాణాలు ప్రకటించారని టీపీసీసీ చీఫ్ మహేహ్ కుమార్ గౌడ్ అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణపై వివక్ష చూపుతుందని.. రాజకీయంగా తెలంగాణను దెబ్బతీయాలని చూస్తుందని టీపీసీసీ చీఫ్ తెలిపారు. 50.65 లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టిన కేంద్రం తెలంగాణ ఒక్క పైసా కూడా ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. త్వరలో బీహార్ లో అసెంబ్లీ ఎన్నికలు ఉండడం తో అక్కడ రాజకీయ లబ్ది కోసమే బీజేపీ కేంద్ర బడ్జెట్ ను ఉపయోగించుకుందని... దేశం మొత్తం ప్రజల నుంచి వసూలు చేసే బడ్జెట్ లో అందరికి సమానంగా ఇవ్వకుండా బీజేపీ ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందన్నారు. తెలంగాణ నుంచి 40 వేల కోట్ల రూపాయిలు జీఎస్టీ కేంద్రానికి కదుతున్నామని.. కాని తెలంగాణకు బడ్జెట్ లో నిధులను ఎందుకు కేటాయించలేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటంతో కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండటంతో వివక్ష చూపడం అన్యాయన్నారు. నిర్మలమ్మ తన బడ్జెట్ ప్రసంగంలో గురజాడ అప్పారావు గారి దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్ అన్న పదాలను వాడారు.. మరి తెలంగాణ ప్రజలు దేశంలో మనుషులు కారా.. అని నిర్మలమ్మను సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ కు ఎన్నికల సమయంలో ప్రధాని మంత్రి, బీజేపీ నాయకులు ఇచ్చిన హామీలను గాలికొదిలేశారన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీ లు కేంద్ర మంత్రులను, ప్రధాన మంత్రిని కలిసి తెలంగాణ కు రావాల్సిన అనేక అంశాలపై విజ్ఞప్తి చేసినా.. బీజేపీ మాత్రం స్వార్థ పూరితంగా వ్యవహరించిందన్నారు. తెలంగాణలో రైల్వే ప్రాజెక్టులు, విభజన హామీలు, పాలమూరు రంగారెడ్డి నీటి పారుదల ప్రాజెక్టుకు జాతీయ హెూదా, ఐటీఐఆర్, బయ్యారం కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం లాంటి అనేక ప్రాజెక్టులు పెండింగ్ లో ఉన్నా కూడా కనీసం వాటి పేరును కూడా ప్రస్తావించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా కేంద్రం ... తెలంగాణ కు అవసరమైన అంశాలలో సహకారాన్ని అందించాలని కోరారు.

# రూ.8 లక్షల ఆదాయానికి ఇకపై రూ.30 వేల ట్యాక్స్ కట్టక్కర్లేదు: మంత్రి నిర్మలా సీతారామన్




**హైదరాబాద్ పెన్ పవర్:**వికసిత్ భారత్ లక్ష్యంగా 2025-2026 ఆర్థిక సంవత్సర బడ్జెట్- రూపొందించామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. పార్లమెంట్లో బడ్జెట్ ప్రవేశపెట్టిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ ఏడాది బడ్జెట్ లో వ్యవసాయ, వైద్య రంగాలకు పెద్దపీట వేశామని తెలిపారు. విద్యారంగానికి కూడా బడ్జెట్‌లో భారీగా కేటాయింపులు చేశామన్నారు. బడ్జెట్లో ముఖ్యంగా 6 రంగాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చాంమని స్పష్టం చేశారు. అలాగే.. ఇన్‌కమ్ ట్యాక్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చామని.. పన్నుల విధానాన్ని మరింత సులభతరం చేశామని తెలిపారు. రూ.12 లక్షల లోపు వార్షికాదాయం ఉన్న ఉద్యోగులకు ఊరట కల్పించామన్నారు. ఇన్ కమ్ ట్యాక్స్ పెంపుతో మిడిల్ క్లాస్ వర్గాలకు మేలు జరుగుతోందని పేర్కొన్నారు. రూ.8 లక్షల వార్షికాదాయం ఉన్నవారు ఇప్పటి వరకు రూ.30 వేలు పన్ను కట్టేవారని.. ఇకపై ఏమి కట్టనక్కర్లేదని క్లారిటీ ఇచ్చారు.

వ్యవసాయ రంగానికి అన్ని విధాలుగా అండగా ఉన్నామని.. విత్తనం నుంచి మార్కెట్ వరకు అన్ని రకాల మార్పులకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. పెట్టుబడి సాయం, రుణాలు, కొత్త వంగడాల సృష్టి.. ఇలా అనేక రకాలుగా రైతుకు మద్దతు ఇస్తున్నామని చెప్పారు. చిన్న, సన్నకారు రైతులకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాన్ని మరింత మెరుగుపర్చామన్నారు. ఈ బడ్జెట్లో విద్యుత్ తయారీ, పంపిణీలో సంస్కరణలకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. పెరుగుతోన్న అవసరాలకు తగినట్లు విద్యుదుత్పత్తి, పంపిణికి ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు.

# ఇది పూర్తిగా ఎన్నికల బడ్జెట్.. ప్రజలను నిరాశపరిచింది



**హైదరాబాద్ పెన్ పవర్:**కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ 2025-26పై కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి, కాంగ్రెస్ ముఖ్య నేత చిదంబరం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బడ్జెట్ ప్రజలను నిరాశపరిచిందని, ఇది పూర్తిగా ఎన్నికల బడ్జెట్ అని ఆయన విమర్శించారు. బడ్జెట్ లో కొత్త ఉద్యోగాల కల్పనకు ప్రాధాన్యం ఇవ్వలేదని, గత బడ్జెట్‌లో ఇచ్చిన చాలా కార్యక్రమాలు ఇప్పటికీ అమలు కాలేదని ఆరోపించారు. బీహార్ ఎన్నికలను ఉద్దేశించే ఈ బడ్జెట్ ప్రవేశపెట్టారని మాజీ ఆర్థిక మంత్రి చిదంబరం అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ కేంద్ర బడ్జెట్‌పై 'ఎక్స్' వేదికగా వ్యంగ్యంగా స్పందించారు. బులెట్ గాయానికి బ్యాండేజ్ వేసినట్టుగా కేంద్ర బడ్జెట్ ఉందని రాహుల్ ఎద్దేవా చేశారు. దేశం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని, ఈ పరిస్థితుల నుంచి దేశాన్ని గట్టెక్కించాల్సిన అవసరం ఉందని రాహుల్ చెప్పారు. అలాంటి ఆలోచన చేయడం మానేసి.. దేశం దివాళా తీసే ఐడియాలతో కేంద్ర ప్రభుత్వం ముందుకెళుతోందని రాహుల్ గాంధీ ఆరోపించారు.కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని.. దీనిపై పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 2025-2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కేంద్ర బడ్జెట్‌ను శనివారం (ఫిబ్రవరి 1) కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్ సభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కేంద్ర బడ్జెట్ పై మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్లో సమీక్ష నిర్వహించారు. కేంద్రం పట్టించుకోని తెలంగాణ ప్రతిపాదనలపై చర్చించారు. అనంతరం సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకే బడ్జెట్లో పెద్దపీత వేశారని.. మిగిలిన రాష్ట్రాలను బడ్జెట్లో పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ ఎంపీలతో చర్చించి.. పార్లమెంట్లో కేంద్రాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు.

# దేశ ప్రజల ఖాతాల్లోని సేవింగ్స్‌ను పెంచే విధంగా బడ్జెట్ ఉంది: ప్రధాని మోదీ





**హైదరాబాద్ పెన్ పవర్:** చట్ట సభల్లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ప్రధాని మోదీ స్పందించారు. ఇది ప్రజల బడ్జెట్ అని, దేశంలో పెట్టుబడులకు బూస్ట్ లా పనిచేస్తుందని ప్రధాని కొనియాడారు. 'ఆత్మ నిర్భర్ భారత్' దిశగా కేంద్ర బడ్జెట్ ఉందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. భారతదేశ కలలను బడ్జెట్ సాకారం చేస్తుందని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. ఈ బడ్జెట్ లో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చామని, తయారీ రంగానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చామని మోదీ చెప్పారు. ఇది నూటికి నూరు శాతం అభివృద్ధి బడ్జెట్ అని ఆయన అభిప్రాయపడ్డారు. పొదుపు, పెట్టుబడులకు ఈ బడ్జెట్ ఊతమిస్తుందని ఆయన చెప్పారు.బడ్జెట్ అనగానే ప్రభుత్వ ఖజానాను నింపుకునే మార్గాలను అన్వేషించే విధంగా ఉంటుందని.. కానీ ఈ బడ్జెట్ అందుకు పూర్తి భిన్నమైందని మోదీ చెప్పుకొచ్చారు. దేశ పౌరుల ఖాతాల్లోని సేవింగ్స్ ను పెంచే విధంగా బడ్జెట్ ఉందని, దేశాభివృద్ధిలో దేశ పౌరులను భాగస్వామ్యులను చేసే విధంగా ఈ బడ్జెట్ ఉందని ప్రధాని మోదీ తెలిపారు.

న్యూక్లియర్ ఎనర్జీ రంగంలో ప్రైవేట్ సెక్టార్ ను ప్రోత్సహించేలా బడ్జెట్ ఉండటం చారిత్రక పరిణామమని చెప్పారు. దేశంలో టూరిజం రంగాన్ని ప్రోత్సహించేలా బడ్జెట్ నిర్ణయాలు ఉన్నాయని, ఉపాధిని పెంపొందించడంలో టూరిజం రంగం కీలక పాత్ర పోషించేందుకు ఈ పరిణామం ఎంతగానో కలిసొస్తుందని ప్రధాని మోదీ అభిప్రాయపడ్డారు.

# పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు ముగిసే వరకు పాఠశాలల్లో అల్పాహారం




**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, మోడల్ స్కూళ్లలో పదో తరగతి చదువుతూ ప్రత్యేక తరగతులకు హాజరవు తున్న విద్యార్థులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. విద్యార్థులకు సాయంత్రం పూట అల్పాహారం అందించాలని నిర్ణయించింది. ఇది నేటి నుంచి అమల్లోకి వచ్చింది. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని అబిడ్స్‌లో గల ప్రభుత్వ ఆలియా మోడల్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయులు స్నాక్స్‌ను అందించారు.పదో తరగతిలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు ఆకలితో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు సాయంత్రం అల్పాహారం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఫిబ్రవరి 1 నుంచి మార్చి 20 వరకు పాఠశాలలు నడిచే 38 రోజుల పాటు అల్పాహారం ఇవ్వనున్నారు.

## కేంద్ర బడ్జెట్‌పై మాట్లాడేందుకు మాటలు రావడం లేదు: కొండా సురేఖ



**హైదరాబాద్ పెన్ పవర్:**2025-26 కేంద్ర బడ్జెట్‌పై తెలంగాణ మంత్రి కొండా సురేఖ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆమె ఆవేదన చెందారు. కేంద్ర బడ్జెట్ తీవ్ర నిరాశకు గురిచేసిందని అన్నారు. దేశంలోని చిన్న రాష్ట్రమైన తెలంగాణకు నిర్మలా సీతారామన్ తగినన్ని నిధులు కేటాయించకపోవడం బాధాకరమని, ఈ విషయంలో మాట్లాడటానికి తనకు మాటలు కూడా రావడం లేదని పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాల అభ్యర్ధనలను కేంద్రం పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు. తెలంగాణకు ఇచ్చిన హామీలను కేంద్రం విస్మరించిందని విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై చర్చించేందుకు హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించినట్లు కొండా సురేఖ తెలిపారు. ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు, రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణరావు తదితరులు పాల్గొన్నారని ఆమె వెల్లడించారు.

## భీమవరం హాస్పిటల్స్ కు నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్స్ గుర్తింపు

**హైదరాబాద్ పెన్ పవర్:** పశ్చిమ గోదావరి జిల్లా, ముఖ్య కేంద్రమైన భీమవరం పట్టణంలో గత 20 సంవత్సరములుగా నాణ్యమైన వైద్య సేవలందిస్తున్న భీమవరం హాస్పిటల్స్ వైద్య సేవల రంగంతో పాటు వైద్య విద్యా రంగంలోనికి ప్రవేశించింది. భారత ప్రభుత్వ అధీకృత అత్యున్నత వైద్య విద్యా నిర్వహణ సంస్థ అయిన నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్స్, డిప్లొమేట్ ఆఫ్ నేషనల్ బోర్డు (డి.ఎన్.బి) పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సుల నిర్వహణకు భీమవరం హాస్పిటల్స్ కు ప్రత్యేక గుర్తింపు నిచ్చింది.

ఈ సందర్భంగా హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్. కే.వీ. కృష్ణంరాజు మాట్లాడుతూ 20 సంవత్సరముల క్రితం భీమవరం మరియు పరిసర ప్రాంత ప్రజల కోసం 24 గంటలూ అందుబాటులో వైద్య సేవలను అందించే ఉద్దేశ్యంతో సువిశాల ప్రాంగణంలో 200 పడకలతో వైద్యశాలను ప్రారంభించామని అన్ని రకముల స్పెషాలిటీ మరియు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందిస్తున్నామని ఇప్పుడు నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్ గుర్తింపుతో ఎం.బి.బి.ఎస్ తరువాత పోస్ట్ గ్రాడ్యుయేషన్ వైద్య విద్యా కార్యక్రమాలను పశ్చిమ గోదావరి జిల్లాలో మొట్ట మొదటి సారిగా ప్రారంభిస్తున్నామని, అనస్థీషియా విభాగంలో కేరళ రాష్ట్రంకు చెందిన ఇద్దరు వైద్య విద్యార్థులు దేశ వ్యాప్తంగా బోర్డు నిర్వహించిన పోస్ట్ గ్రాడ్యుయేషన్ నీట్ కౌన్సిలింగ్ లో భీమవరం హాస్పిటల్స్ ను ఎంచుకున్నారని త్వరలో రేడియాలజీ మరియు ఇతర స్పెషాలిటీ వైద్య విభాగాలలో సీట్లు అందుబాటులోనికి రానున్నాయని డాక్టర్. కృష్ణంరాజు తెలియచేస్తూ ఈ ప్రాంతంలో తమ వైద్యశాలలో వైద్య విద్యా కార్యక్రమాలను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.

## నూతనంగా నిర్మిస్తున్న పెట్రోల్ పంపును సందర్శించిన డీఐజీ వెల్ఫేర్

**హైదరాబాద్ పెన్ పవర్:**డిఐజి డాక్టర్. గజరావు భూపాల్ పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ తో కలిసి పొన్నాల గ్రామ శివారు పోలీస్ కన్వెన్షన్ సెంటర్ ఎదురుగా నూతనంగా నిర్మిస్తున్న పెట్రోల్ పంపును, పోలీస్ కన్వెన్షన్ సెంటర్ ను పోలీస్ కమిషనర్ కార్యాలయాన్ని కార్యాలయంలో ఉన్న స్పెషల్ బ్రాంచ్, సిసిఆర్బి, కమాండ్ కంట్రోల్ రూమ్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా డిఐజి వెల్ఫేర్ మాట్లాడుతూ పోలీస్ కన్వెన్షన్ సెంటర్, ఎదురుగా విశాలమైన పార్కింగ్ తో అద్భుతంగా నిర్మించడం జరిగిందని, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయం పచ్చదనం పరిశుభ్రతతో చాలా బాగుందని అభినందించారు. పోలీస్ కన్వెన్షన్ సెంటర్ మెయింటెనెన్స్ బాగుందని అధికారులను అభినందించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ త్వరలో పోలీస్ పెట్రోల్ పంపు ప్రజలకు అందుబాటులోనికి తీసుకొని వస్తామని ఉన్నతాధికారులతో కలిసి ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ధరణి కుమార్, విష్ణు ప్రసాద్, త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, సీసీ నితిన్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్.ఆర్.కె.ఆర్ లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న విజయ్ కుమార్ కు పీహెచ్డీ

**హైదరాబాద్ పెన్ పవర్:**ఎస్.ఆర్.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఇంగ్లీష్ డిపార్ట్మెంట్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న పి విజయ్ కుమార్ కు కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నుండి పీహెచ్డీ ప్రధానం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు చెప్పారు. ఈ సందర్భంగా యాజమాన్యం తరపున కళాశాల సెక్రటరీ కమ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్ వర్మ డాక్టర్ విజయ్ కుమార్ ను ఘనంగా సత్కరించారు. డాక్టర్ పి విజయ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ కె.వి దివ్య పర్యవేక్షణలో "ద రోల్ ఆఫ్ స్పీకింగ్ స్కిల్స్ ఇన్ ఎంపవరింగ్ కమ్యూనికేషన్ యమాంగ్ ఎమర్జింగ్ ఇంజనీర్స్" అనే అంశంపై తాను చేసిన పరిశోధనకు గాను కేఎల్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ పీహెచ్డీ ప్రధానం చేసింది అన్నారు. పరిశోధనలో తనకి అన్ని విధాలుగా సహకరించిన యాజమాన్యం కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. తన పరిశోధనలు ప్రధానంగా ఉభయగోదావరి జిల్లాల్లో ఎంపిక చేసిన కొన్ని ఇంజనీరింగ్ కళాశాలల్లో అధ్యయనం చేసినట్లు చెప్పారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు, ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ హెడ్ డాక్టర్ బి హెచ్ వి ఎన్ లక్ష్మీ మాట్లాడుతూ మంచి అంశాలపై పరిశోధన చేసిన విజయ్ కుమార్ ను అభినందించారు.

## తిరుమలలో టీటీడీ చైర్మన్ ఆకస్మిక తనిఖీలు

**హైదరాబాద్ పెన్ పవర్:**తిరుమలలోని బూందీపోటు, పరకామణి భవనంలో శనివారం టీటీడీ చైర్మన్ శ్రీ బి.ఆర్.నాయుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ముందుగా పరకామణి భవనాన్ని పరిశీలించిన ఆయన ?నాణేలు, నోట్లు, బంగారు, వెండి, ఇతర కానుకల విభజన ప్రక్రియను అధికారులను అడిగి తెలుసుకున్నారు. హుండీ లెక్కింపులో పాల్గొనే సిబ్బందిని ఏవిధంగా తనిఖీ చేస్తారని ఆరా తీశారు. పరకామణి భవనంలో సిసి టివి నిఘా,భద్రత ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం బూందిపోటుకు చేరుకున్న చైర్మన్ బూంది తయారీ, నెయ్యి టిన్ లు, పిండి మిక్సింగ్, కన్వేయర్ బెల్ట్ ద్వారా ముడి పదార్థాలను ఆలయంలోకి తరలించే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పోటు సిబ్బందితో మాట్లాడుతూ విధి నిర్వహణలో పరిశుభ్రంగా భక్తిభావంతో ఉండాలని సూచించారు. పోటులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తతో ఉండాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం లడ్డూ విక్రయ కేంద్రాన్ని తనిఖీ చేసి పలువురు భక్తులతో మాట్లాడారు. లడ్డూ బరువును లడ్డూ కేంద్రంలో తూకం వేసి పరాశీలించారు.

# సేవాలాల్ మహరాజ్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి




**హైదరాబాద్ పెన్ పవర్:**సేవాలాల్ మహరాజ్ జయంతిని దేశవ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలని లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్.హెచ్.పి.ఎస్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎం రాంబల్ నాయక్ డిమాండ్ చేశారు. శనివారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా నిర్వహించిన ఒకరోజు దీక్షలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు పి మిట్టు నాయక్, మోహన్ నాయక్ లక్ష్మణ్ నాయక్ హనీయా నాయక్ రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాంబల్ నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో 12 కోట్ల జనాభా గల బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం బాల బ్రహ్మచారి శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఫిబ్రవరి 15న దేశవ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభలో దీనికి తీర్మానం ప్రవేశపెట్టి తద్వారా ఢిల్లీలో కేంద్రానికి పంపాలని డిమాండ్ చేశారు. బంజారా జాతి వారు 29 రాష్ట్రాలలో లంబాడ భాషలో

మాట్లాడగా వారిని ఏకం చేసి బంజారాల సమాజాభివృద్ధికి కృషిచేసిన సేవాలాల్ మహరాజ్ సేవలు మరువలేనివన్నారు. సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా దేశంలోని అన్ని తండాల్లో భవాని మాత, సేవాలాల్ మహరాజ్ ఆలయాల వద్ద సాంప్రదాయాలతో పెద్ద ఎత్తున మహా బోగ్ బండార్ పూజలను నిర్వహించుకుంటారని, అట్టి రోజును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. సంప్రదాయాలు ఆచార వ్యవహారాలు ఆచరిస్తూ గోర్ బోలి భాషను మాట్లాడుతున్న 12 కోట్ల మంది గిరిజనులకు న్యాయం జరిగేలా ఈ భాషను అధికారికంగా చూడాలని అన్నారు. కేవలం గోవాలో 30 లక్షల మంది మాట్లాడే కొంకిణి భాషను అధికారికంగా ప్రకటించారని మరి 12 కోట్ల జనాభా గల గిరిజన భాషను కూడా రాజ్యాంగంలో చేర్చాలని అన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో గిరిజనుల అభివృద్ధి కోసం కృషి చేసిందని గుర్తు చేశారు. జనపదామష్టప్రకారం రాష్ట్రంలో 3147 తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా చేశారని గుర్తు చేశారు. ఆరు శాతం ఉన్న గిరిజన రిజర్వేషన్ ను కెసిఆర్ 10% చేశారని అన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ కూడా తమకు మిగిలిన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ఇందులో ముఖ్యంగా గోర్ బోలి భాషను అధికారికంగా గుర్తించేందుకు సహకరించాలని డిమాండ్ చేశారు. వెంటనే అసెంబ్లీలో తీర్మాన ప్రవేశపెట్టి దానిని కేంద్రానికి పంపాలన్నారు. అదేవిధంగా మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వాటికి 500 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేయాలని కోరారు. గిరిజన సలహా మండలిని వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు.

# పుల్లూరు బండ జాతర లో పాల్గొన్న హరీష్ రావు



**సిద్దిపేట పెన్ పవర్::** పుల్లూరు గ్రామం లో జరుగుతున్న బండ జాతర చివరి రోజు ఉత్సవాల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం జరిగిన సుదర్శన నరసింహ మహా పూర్ణాహుతి కార్యక్రమం లో పాల్గొన్నారు.

హరీష్ రావు మాట్లాడుతూ పుల్లూరు బండ జాతర ఘనంగా జరిగింది. పుల్లూరు నరసింహ స్వామి గొప్ప మహిమన్వాహితం. పుల్లూరు బండ వేలాది భక్తుల దర్శనం తో పునీతం అయింది. పుల్లూరు నారసింహ క్షేత్రాన్ని సుమారు మూడున్నర 4కోట్ల తో పలు అభివృద్ధి చేశాం. పుల్లూరు బండ స్వయంభూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం చాలా గొప్పదని ఇక్కడ నరసింహ స్వామి స్వయంగా వెలిశాడు. బండ పైకి వాహనాలు వెళ్లడం కోసం 35 లక్ష ల రూపాయల తో సీసీ రోడ్డు నిర్మింప జేశాం. 35 లక్షల టీటీడీ నిధులతో దేవాలయాన్ని పునరుద్ధరింప జేశాం. 10 లక్షల రూపాయల తో దేవాలయం చుట్టూ షెడ్ నిర్మించాం. బండ పై మంచినీటి సమస్య ను శాశ్వతంగా దూరం చేయడం కోసం 80 లక్షల రూపాయల తో మిషన్ భగీరథ పథకం లో భాగంగా 1 లక్ష 20 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన మంచినీటి ట్యాంకును నిర్మాణం చేసాం. 50 లక్షల రూపాయల తో బండపై కళ్యాణ మండపం నిర్మించాం. 20 లక్షల రూపాయల తో బండ పై సుదా పార్క్ ను ఏర్పాటు చేసి వచ్చే భక్తులకు ఆహ్లాదాన్ని ఇచ్చాం. మరో 8 లక్షల రూపాయల తో బండపై మినీ ట్యాంకు లు, పైప్ లైన్లు.. భక్తుల కోసం నల్లాలు ఏర్పాటు చేశామని చెప్పారు.బండపైకి సీసీరోడ్డు గుండా సుమారు 10 లక్షల రూపాయల తో విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేసాం. పుల్లూరు గ్రామ స్టేజీ వద్ద సుమారు 15 లక్షల రూపాయల తో దేవాలయ స్వాగత తోరణం కమాన్ ఏర్పాటు చేసాము. మరో 50 లక్షలు మంజూరు అయ్యాయని ఆ నిధులతో దేవాలయం కు వచ్చేభక్తుల సౌకర్యం కోసం ధర్మ శాలలు నిర్మింప చేస్తాము అదేవిదంగా మరో కొన్ని ధర్మ సత్రాలకు టీటీడీ కి ప్రతిపాదనలు పంపామని అన్నారు.

భవిష్యత్ లో మరిన్ని నిధులు కేటాయించి దేవాలయాన్ని మరింత గొప్పగా అభివృద్ధి చేస్తాం. పుల్లూరు బండ క్షేత్రాన్ని పర్యాటకంగా ఆధ్యాత్మికంగా తీర్చి దిద్దుతామని అన్నారు,.

# ముగిసిన తెలంగాణ రాష్ట్ర పోలీసు క్రీడా పోటీలు

## క్రీడల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనడిజిపి డాక్టర్. జితేందర్



**కరీంనగర్ పెన్ పవర్:** ఆధునీకరించిన కరీంనగర్ పోలీసు కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్ ను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర డిజిపికరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంగా గత నాలుగు రోజులుగా జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీసు క్రీడా పోటీలు కరీంనగర్ పోలీసు కమిషనర్ పరేడ్ గ్రౌండ్ నందు శనివారం నాడు ముగిసాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ హాజరయ్యారు. ముగింపు కార్యక్రమానికి విచ్చేసిన డీజీపీ కి కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ సాయుధ బాల గౌరవ వందనం సమర్పించారు. ఇటీవలే ఆధునికరించిన పరేడ్ గ్రౌండ్ ను ప్రారంభించారు. అనంతరం క్రీడల ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి డాక్టర్. జితేందర్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఈ విధంగా మాట్లాడారు. ఇటీవల పోలీసు పరంగా జాతీయస్థాయిలో జరిపిన ఒక సర్వే ప్రకారం జాతియ స్థాయిలో తెలంగాణ రాష్ట్ర పోలీసులు ముందంజలో ఉన్నారు. అంతేకాకుండా ఇటీవలే జరిగిన ఆలిండియా పోలీస్ డ్యూటీ మీట్ పోటీలందు తెలంగాణ పోలీసులు మొదటి స్థానంలో నిలిచారన్నారు. రానున్న రోజుల్లో కూడా జాతీయస్థాయిలో జరిగే క్రీడల్లో తెలంగాణ పోలీసులు మొదటి స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. అందుకు గాను జాతీయస్థాయిలో క్రీడల్లో పోటీపడి, తెలంగాణ రాష్ట్ర పోలీసులు పదమస్థానం సాధించేలా కృషి చేయాలన్నారు. ఇకమీదట ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్ర పోలీసులకు క్రీడా పోటీలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంత ఎక్కువ సంఖ్యలో పోలీసు క్రీడాకారులు పోటీల్లో పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గాను క్రీడాకారుల అందరిని అభినందించారు. క్రీడాకారులను ఉద్దేశించి క్రీడల్లో పాల్గొంటే వారి వారి బలాలు బలహీనతలు తెలుస్తాయని, రానున్న రోజుల్లో వాటిని అధిగమించి మరింత విజయం చేకూరేలా కృషి చేస్తారని తెలిపారు. ఈ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనందుకు సంతోషం వ్యక్తం చేశారు. ఇంత అద్భుతంగా మూడవ రాష్ట్రస్థాయి తెలంగాణ పోలీసుల క్రీడా పోటీలు నిర్వహించినందుకు గాను , ఐజిపి. స్పోర్ట్స్ తెలంగాణ రమేష్, క్రీడా పోటీలు నిర్వహించేందుకు అవసరమైన అన్నిరకాల వసతులను అతి తక్కువ సమయంలో ఏర్పాట్లు పూర్తి చేసినందుకు గాను కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి వారి సిబ్బందిని రాష్ట్ర డిజిపి ప్రత్యేకంగా అభినందించారు.

ఐజిపి స్పోర్ట్స్ తెలంగాణ రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఏడున్నర సంవత్సరాల విరామ అనంతరం డీజీపీ చొరవతో ఈ క్రీడా పోటీలు నిర్వహించుకున్నామన్నారు. తెలంగాణ పోలీసు క్రీడా విభాగం కొరకు ఒక నూతన చిహ్నం మరియు పతాకాన్ని రూపొందించి ఆవిష్కరించారన్నారు. ఈ చిహ్నంలో చురుకుదనం, నిజాయితీ, సంఘీభావం, అని కలదు అన్నారు. పోలీసులు నిత్యం సమాజంతో అవినాభావ సంబంధం కలిగి ఉంటారని ప్రజలకు ఏ చిన్న సమస్య తలెత్తిన పోలీసులకే ఆశ్రయిస్తారని, విధి నిర్వహణలో తీరిక లేకుండా పనిచేస్తూ సమాజ శ్రేయస్సుకు పాటుపడుతున్న పోలీసులకు, ఉత్తేజపరచి, ఉల్లాస భరితులను చేసి మరింత ఉత్సాహంగా పనిచేసేలా పోలీసులకు క్రీడా విభాగం ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం రాష్ట్ర స్థాయి పోలీసు క్రీడా పోటీలు మూడోసారి నిర్వహించుకున్నామన్నారు. ఈ పోటీల్లో 2380 మంది క్రీడాకారులు పాల్గొనగా, అందులో 296 మంది మహిళలు కాగా, 12 మంది ఐపీఎస్ అధికారులు సైతం పాల్గొన్నారు. గతంలో పోలీసులందరిలో ఒక శాతం మాత్రమే క్రీడల్లో పాల్గొనేవారు అని ఈసారికి డిజిపి గారి చొరవతో మూడు శాతానికి శాతానికి పెరిగిందన్నారు.

ఈసారి నిర్వహించిన 28 క్రీడాంశాల పోటీల్లో మొత్తం 236 బంగారు పతకాలు, 236 వెండి పథకాలు, 396 కాంస్య పతకాలను వివిధ విభాగాలు, ఉపవిభాగాలలో క్రీడాకారులు గెలుచుకున్నారన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా పోలీసు విభాగంలో క్రీడల్లో ఆసక్తి ఉన్నవారందరినీ సమీకరించి క్రీడా పోటీలు నిర్వహించినందుకు రాష్ట్ర డీజీపీ కి కృతజ్ఞతలు తెలిపారు. జాతీయస్థాయి పోటీల్లో రాణించేలా పోటీలకు ముందస్తు మూడు నెలల పాటు క్రీడాకారులకు శిక్షణ చర్యలు చేపట్టనున్నామని డిజిపి తెలిపారన్నారు. రాత్రులు సైతం క్రీడలు నిర్వహించుకునేలా ఫ్లడ్ లైట్లు ఏర్పాటు, ఒకే గ్రౌండ్ నందు పలు క్రీడా పోటీలు నిర్వహించుకునేలా గ్రౌండ్ ను తీర్చిదిద్ది నందుక సీపీ ని అభినదించారు. 28 క్రీడాంశాలకు సంబంధించి 12 మైదానాలు, వేదికలను అతి తక్కువ సమయంలో ఏర్పాటు చేసినందుకు గాను కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతిని మరియు వారి సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఎంపైర్లు, రిఫరీల చాలా అద్భుతంగా క్రీడా పోటీలు నిర్వహించారు అన్నారు. రానున్న రోజుల్లో జాతీయస్థాయిలో క్రీడా పోటీల్లో పాల్గొని కంటే మెరుగైన పథకాలు సాధించి తెలంగాణ రాష్ట్ర పోలీసు గౌరవాన్ని పెంచాలని క్రీడాకారులను కోరారు.

ఈ సందర్భంగా ఐజిపి మల్టీజోన్ వన్ చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర ఏర్పాటు అనంతరం గతంలో జరిగిన రెండు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకంటే ఈసారి నిర్వహించిన మూడవ రాష్ట్రస్థాయి పోలీసు క్రీడా పోటీలు మరింత ఆసక్తికరంగా ఉన్నాయన్నారు. రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడా పోటీలు ప్రతి సంవత్సరం నిర్వహించుకునేలా తీసుకోవాలని డీజీపీని కోరారు. విశేష కృషి చేసి ఈ పోటీలను విజయవంతం చేసినందుకు గాను కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతిని ప్రత్యేకంగా అభినందించారు.

కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి మాట్లాడుతూ అధికారుల మద్దతు మరియు కిందిస్థాయి అధికారుల కృషి ఫలితంగానే ఈ క్రీడా పోటీలు నిర్వహించుటకు సాధ్యమైందన్నారు.అధికారులంతా ప్రత్యేకంగా అభినందించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, అధికారులు తెలిపిన అభినందనలన్నీ కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ అధికారులు మరియు సిబ్బందికి అంకితమన్నారు.

ఈ కార్యక్రమంలో ఐజిపి రమేష్ రెడ్డి ఐజిపి, మల్టీ జోన్ వన్ చంద్రశేఖర్ రెడ్డి, కోఆర్డినేషన్ డీఐజీ గజరావు భూపాల్ కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి కరీంనగర్ రూరల్ ఏసిపి ఏఎస్పి శుభం ప్రకాష్, ప్రొబెషనరీ వసుంధర, కరీంనగర్ అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ ఇతర అధికారులు మరియు సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

### నవుడూరు గ్రామంలో శ్రీవద్దుల

## వెంకమ్మ ఆలయ శంకుస్థాపన

**హైదరాబాద్ పెన్ పవర్:**వీరవాసరం మండలం నవుడూరు గ్రామం మృత్యుంజయనగర్ లో రజకుల చెరువు వద్ద శ్రీవద్దుల వెంకమ్మ ఆలయ శంకుస్థాపన ఉదయం 4.59 నిమిషాలకు కడలి రంగ రాధాబాయి, మృత్యుంజయుడు దంపతులచే శంకుస్థాపన పూజ కార్యక్రమాలను నిర్వహించారు. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. పాడి పంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, అమ్మవారు కరుణ కటాక్షం కలిగి ఆనందంగా జీవించాలని, అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ళ నాగేశ్వరావు, ఎంపిపి వీరవల్లి దుర్గాభవాని, వీరవల్లి చంద్రశేఖర్, రంగ రాధాబాయి మృత్యుంజయుడు, యాళ్లబండి ఇందిరా, యాళ్లబండి బ్రహ్మాజీ, యాళ్లబండి బాబీ, పుప్పాల సురేష్, యాళ్లబండి కాశీ, పంజా త్రిమూర్తులు, నెక్కంటి సురేష్, సంబలదీవి కనకం, చెల్లబోయిన నాగరాజు, నవుడూరు సుబ్బయ్య, కాలనీ వాసులు కడలి రామకృష్ణ, ముదునూరి రామబద్రరాజు, మండ్లి వెంకటేశ్వరరావు

విగ్నేశ్వరుడు, కోడి రాజేంద్ర, జుత్తుగ శ్రీను, రాయి తేజ, పత్తుల వీరస్వామి, కడలి వాసు, గూడూరి బాబి, చెల్లబోయిన గణేష్, డి సురేందర్, చిన్నయ్య, శివ, కడలి ప్రసాద్, ఏం సాయి, చెల్లబోయిన గణేష్, పత్తుల శివకుమార్, యేసు, మైగాపుల నాగభూషణం, బొల్లెంపల్లి ప్రసాదు, కోడి సతీష్, యాల్లబండి పుల్లయ్య, కవురు వెంకటేశ్వరరావు, మైగాపుల త్రిమూర్తులు పాల్గొన్నారు.

# మధ్య తరగతికి వరాలు జల్లు



**న్యూఢిల్లీ పెన్ పవర్:**-కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం తమ పాలనా కాలంలో మధ్య తరగతికి అతి పెద్ద గిఫ్ట్ ఇచ్చింది. ఏకంగా పన్నెండు లక్షల రూపాయల వరకూ ఆదాయపు పన్ను మినహాయిస్తూ బడ్జెట్ లో నిర్ణయం తీసుకుంది. కొత్త ఆదాయపు పన్ను విధానాన్ని ఎంచుకునేవారికి ఇది వర్తిస్తుంది. ఇప్పటి వరకూ ఏడున్నర లక్షల వరకూ మినహాయింపు ఉంది. ఇప్పుడు ఏకంగా పన్నెండు లక్షల రూపాయలకు చేయడంతో మధ్యతరగతికి పెద్దఎత్తున లబ్ది చేకూరనుంది.ప్రభుత్వ నిర్ణయం ప్రకారం నెలకు రూ. లక్ష సంపాదించేవారూ ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు. ఇప్పటి వరకూ ఏడాదికి ఏడెనిమిది లక్షలు అంటే నెలకు అరవై వేలు సంపాదించే వారూ ఎన్ని సేవింగ్స్ చేసినా మూడు, నాలుగు వేలు నెలకు పన్నులుగా చెల్లించాల్సి ఉంటుంది. ఇక పాత ఆదాయపు పన్ను విధానం కూడా కొనసాగుతుంది. ఇందులో కూడా కాస్త రిలీఫ్ ఇచ్చారు.నాలుగు లక్షల రూపాయల సంపాదన వరకూ సున్నా.. ఆ తర్వాత ఎనిమిది లక్షల వరకూ ఐదు.. ఆ తర్వాత పన్నెండు లక్షల వరకూ పది శాతం పన్ను ఉంటుంది. పదహారు లక్షల రూపాయల వరకూ పదిహేను శాతం.. ఇరవై లక్షల రూపాయల వరకు ఇరవై ఐదు శాతం పన్ను విధించారు. పాతిక లక్షలు ఆదాయం దాటిన వారిపై ముప్పై శాతం పన్ను విధిస్తారు.కొత్త విధానంలో ఎలాంటి సేవింగ్స్ చేయకుండానే పన్నెండు లక్షల వరకూ మినహాయింపు ఉంటుంది. ఆ తర్వాత శ్లాబుల ప్రకారం ఇరవై శాతం వరకూ పన్ను పడుతుంది. కొత్త పన్ను విధానానికి అందర్నీ మార్చే ప్రయత్నంలోనే ఈ భారీ మినహాయింపు ఇచ్చినట్లుగా కనిపిస్తోంది. మొత్తంగా ఈ సారి మాత్రం ఈ బడ్జెట్ మధ్యతరగతికి చాలా మందికి మేలు చేసేదే.

# మరీ ఇంత అన్యాయమా..? కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ ఏం ఆశించింది..? కేంద్రం ఏం చేసింది..?




**హైదరాబాద్ పెన్ పవర్:**కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు మరోమారు గుండు సున్నా దక్కింది. 2024 మాదిరిగానే 2025 కేంద్ర బడ్జెట్ లో కూడా తెలంగాణకు మరోసారి నిరాశే మిగిలింది. సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి 8 ఎంపీ సీట్లు తెలంగాణ ప్రజలు గెలిపించి ఇచ్చినా.. కేంద్రం ఆ కనీస కృతజ్ఞతను మరిచి మరోమారు మొండి చెయ్యే చూపింది. గతేడాది భంగపాటు ఎదురైనా ఈసారైనా తెలంగాణకు విభజన హామీలు, నిధులు దక్కుతాయని ఎదురుచూడగా.. మళ్లీ నిరాశే మిగిలింది.లోక్ సభలో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు కొత్తగా దక్కిందంటూ ఏమీ లేకపోగా, బీహార్ అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా ఆ రాష్ట్రానికి కేంద్రం బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయించడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్లు పెంచాలని తెలంగాణ ప్రభుత్వం గట్టిగానే కోరినా బడ్జెట్‌లో ఆ దిశగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.కేంద్రం నుంచి సుమారు రూ.30 వేల కోట్లను గ్రాంట్ల రూపంలో తెలంగాణకు ఇవ్వాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనను కేంద్రం పెద్దగా పట్టించుకోలేదు. ప్రభుత్వ పథకాలు సవ్యంగా అమలయ్యేందుకు, నిధులు లేమితో పథకాల అమలులో జాప్యం జరగకుండా ఉండేందుకు రేవంత్ సర్కార్ కేంద్రాన్ని గ్రాంట్లను కోరింది. 2024-25 రాష్ట్ర బడ్జెట్ లో కేంద్రం నుంచి వచ్చే గ్రాంట్లను రూ.21,636 కోట్లుగా ప్రభుత్వం చూపింది. అయితే.. గత 9 నెలల్లో కేవలం రూ.4,771 కోట్లు మాత్రమే కేంద్రం నుంచి తెలంగాణకు గ్రాంట్ల రూపంలో వచ్చాయి.

ఎప్పట్లాగే కేంద్ర పన్నుల్లో రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన వాటా, కేంద్ర ప్రాయోజిత పథకాల కింద వచ్చే నిధులే తప్ప ప్రత్యేకంగా కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు దక్కిందేమీ లేదు. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, స్కిల్స్, స్పోర్ట్స్ వర్సిటీ, ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవం సహా పలు ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుంచి నిధులు కోరింది.

బడ్జెట్ చూశాక.. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను కేంద్రం పరిగణనలోకి తీసుకున్న దాఖలాలు కనిపించలేదు.

మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు కోసం తెలంగాణ ప్రభుత్వం కేంద్రం నుంచి రూ.14 వేల కోట్ల ఫండింగ్ కోరింది. దశలవారీగా అయినా ఈ నిధులను కేటాయిస్తే మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు ముందుకు వెళుతుందని తెలంగాణ ప్రభుత్వం ఆశించింది.

### కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ ఆశించి భంగపడ్డ అంశాలివి:

కీలక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు నిధులు ఆశించి తెలంగాణ భంగపడింది. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్, మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టు, మెట్రో రైలు విస్తరణకు బడ్జెట్‌లో నిధులు ఆశించగా నిరాశే మిగిలింది.

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం.. తెలంగాణకు దక్కాల్సిన నిధులను ప్రభుత్వం ఆశించగా కేంద్ర బడ్జెట్‌లో ఆ ప్రస్తావనే లేకపోవడం గమనార్హం.

గోదావరి నదీ జలాలకు సంబంధించి కేంద్రం ముందు తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రతిపాదన ఉంచింది. హైదరాబాద్ నగరంలో తాగునీటికి రానురానూ డిమాండ్ పెరుగుతుందని, గోదావరి జలాలను తరలించడంతో పాటు మూసీ నది జలాలను శుద్ధి చేస్తే ఈ సమస్య తలెత్తకుండా ఉంటుందని కేంద్రానికి ప్రభుత్వం తెలిపింది. ఈ అంశాన్ని కూడా కేంద్రం పట్టించుకోలేదు.

హైదరాబాద్ చుట్టూ రీజినల్‌రింగ్‌రోడ్డు (ఆర్ఆర్ఆర్)కు చేయూత, మెట్రో రైలు రెండో దశ ప్రాజెక్టుకు ఆర్థిక సాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అడిగినా కేంద్రం ఈ ప్రతిపాదనలను పెడ చెవిన పెట్టింది.

ఏటా కేంద్రం నుంచి పన్నుల వాటాతో పాటు ఫైనాన్స్ కమిషన్ గ్రాంట్లు, సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్‌ల నిధులు రాష్ట్రాలకు అందుతాయి. కేంద్రం అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి రాష్ట్రాలకిచ్చే సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్ (సీఎస్ఎస్) నిధులు వస్తాయి. ఇవి దేశంలోని ప్రతీ రాష్ట్రానికి కేంద్రం నుంచి అందేవే. కొత్తగా తెలంగాణకంటూ కేంద్రం బడ్జెట్‌లో చేసిన మేలు ఏం లేదు. ఒక్కమాటలో చెప్పాలంటే.. కేంద్ర బడ్జెట్ 2025లో తెలంగాణకు దక్కింది గుండు సున్నా.

# తల్లిదండ్రులు గర్వపడే స్థాయికి విద్యార్థులు ఎదగాలి

- జిల్లా ఎస్పీరావుల గిరిధర్
- మారకద్రవ్యాలతో నిర్వీర్యమవుతున్న యువతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది
- యువత కఠోర సాధన చేసి ఉన్నత ఉద్యోగాలు సాదించాలి




**హైదరాబాద్ పెన్ పవర్:**యువత భవితవ్యం కోసం ఏర్పాటు చేసిన ఈ ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోని విజయం సాధించాలని, మీరు అనుకున్న లక్ష్యాలను సాధించానుకుంటే నిబద్ధత కఠోర సాధన చేయాల్సి వుంటుంది. ముఖ్యంగా ప్రణాళికబద్ధంగా చదవడం ద్వారా మీ కలలను సాధించుకోవచ్చుని, యువత తమ సమయాన్ని వృధా చేయకుండా కఠోర సాధనపై దృష్టి సారిస్తే అనుకున్న ఉద్యోగాలను సాధింగలరని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో- ఎడ్యుకేషన్) వనపర్తి యందు సైబర్ సెక్యూరిటీ మరియు షీ- టీం అవేర్నెస్ అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి జిల్లా ఎస్పీ గిరిధర్ రావు ఐపీఎస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ.. విద్యార్థిని, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యక్షంగా విద్యార్థుల దగ్గరికి వెళ్లి వారి యొక్క లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు జీవితంలో ఏం చేయాలనుకుంటున్నామో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.

విద్యార్థులు వారి తల్లిదండ్రుల యొక్క కుటుంబ, ఆర్థిక ,స్థితిగతులను అవగాహన చేసుకోవాలన్నారు. రోడ్డు భద్రతలో భాగంగా మద్యం సేవించి గాని హెల్మెట్ లేకుండా గాని అతివేగంతోను, ట్రిపుల్ ట్రేడింగ్ వంటివి చేయవద్దన్నారు. మహిళా భద్రతకు పోలీస్ శాఖ తరపున ఎల్లవేళలా భద్రత కల్పించడానికి

షీ -టీం వాట్సాప్ గ్రూప్ నెంబర్ 6303923211 నెంబర్ కు సంప్రదించాలని, బాధితుల వివరాలను చాలా గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలియజేశారు.

మారకద్రవ్యాలు, డ్రగ్స్,గంజాయి ఇతర మత్తు పదార్థాల కారణంగా యువత భవిష్యత్తు నిర్వీర్యం అవుతున్నదని, దీనివల్ల దేశ అభివృద్ధి, భవిష్యత్తు దెబ్బతినే ప్రమాదం ఉన్నదని చెప్పారు. యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలుగా మారి విచక్షణ కోల్పోయి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని అయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల యువత సైతం గంజాయి సేవించే స్థాయికి గంజాయి విక్రయాలు పెరిగాయని అందువల్ల క్షేత్రస్థాయి నుండి పోలీసు అధికారులు సమాచార వ్యవస్థను మరింత పటిష్ఠం చేస్తామని అన్నారు. ఆధునిక కాలంలో వస్తున్న సాంకేతికతను ఉపయోగించుకుని ముందుకు సాగుతుండగా మరికొందరు లక్ష్యం లేకుండా సరదాలు, సెల్‌ఫోన్లకు, మద్యానికి, డ్రగ్స్‌కు అలవాటై తమ జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారు. పాఠశాల , కళాశాల స్థాయిలోనే కొందరు విద్యార్థులు పెడదోవ పడుతుండగా , వయసుతో సంబంధం లేకుండా కొత్తదనపు అనుభూతి కోసం చెడు అలవాట్ల వైపు దారి మరలుతున్నారు. యువత అనవసరంగా చెడు అలవాట్లకు బానిసై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దన్నారు. యువత కి విద్య, ఉద్యోగ ఉపాధిలో పోలీసులు ఎల్లప్పుడూ పూర్తి సహకారం ఉంటుంది అన్నారు.

### విద్యార్థులతో మత్తు పదార్థాలకు బానిస కాకూడదని అన్నారు

ఈ కార్యక్రమంలో వనపర్తి సిఐ, క్రిష్ణ , షీటీం ఎస్సై, అంజద్. కళాశాల ప్రిన్సిపల్ రఘునందన్, మరియు లెక్చరర్స్ దాంసింగ్, వెంకట స్వామి, యాదగిరి గౌడ్, రామకృష్ణ మూర్తి, సునీత భాయ్, మల్లికార్జున్, రాఘవేంద్ర, రంజిత్, స్వప్న,నాగలక్ష్మి, వెంకట స్వామి మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక మొత్తంలో హాజరయ్యారు.